23,24తేదీల్లో కోదాడ, హుజూర్‌నగర్‌లో మంత్రి ఉత్తమ్ సమీక్షలు

కోదాడ, డిసెంబర్ 22 : కోదాడ, హుజూర్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల్లో రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పలు శాఖల అధికారులతో 23,24తేదీల్లో సమీక్షలు నిర్వహించనున్నారు. 23న హుజూర్‌నగర్ క్యాంపు కార్యాలయంలో రోడ్లు, భవనాలు పంచాయతీరాజ్ ఆర్‌డబ్ల్యూఎస్ కార్యకలాపాలపై సమీక్షతో పాటు మధ్యాహ్నం గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష చేపట్టనున్నారు. 24న కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయం వ్యవసాయం, పశు సంవర్ధక, డెయిరీ, మత్స్య పరిశ్రమలపై సమీక్ష నిర్వహించనున్నారు. మధ్యాహ్నం పౌర సరఫరాలు విద్య ఇంధన శాఖలతో పాటు ఆరోగ్యం, హోం పరిశ్రమల శాఖ, మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులతో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమీక్షలు నిర్వహించనున్నారు.

సమస్యల పరిష్కారంలో శ్రద్ధ వహించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

● ఎమ్మెల్యే మందుల సామేల్

అర్వపల్లి, డిసెంబర్ 22 : ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యంగా రహదారులు, విద్య, వైద్య రంగాల్లో సమస్యలు లేకుండా చూడాలని సూచించారు. ఈ యాసంగి సీజన్‌లో నియోజక వర్గంలోని రైతులంతా కాళేశ్వరం జలాల కోసం ఎదురు చూస్తుండడంతో ఎస్సారెస్పీ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సాధ్యమైనంత త్వరగా నీటిని విడుదల చేయాలని ఆదేశించారు. మిషన్ భగీరథ నీళ్లను సక్రమంగా సరఫరా చేయాలని సూచించారు. శాఖల వారీగా ప్రభుత్వ అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పీడీ కిరణ్ కుమార్, ఎంపీపీ మన్నె రేణుకాలక్ష్మీనర్సయ్య యాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, తాసీల్దార్ శ్రీనివాసులు, ఇన్‌చార్జి ఎంపీడీఓ ఉమేశ్, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, ఎంఈఓ బాలూనాయక్, ఏఈ శ్రీకాంత్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పంటల నమోదును పకడ్బందీగా నిర్వహించాలి

తుమ్మల పెన్‌పహాడ్‌లో పంటల నమోదును పరిశీలిస్తున్న డీఏఓ రామారావునాయక్

● డీఏఓ రామారావునాయక్

ఆత్మకూర్.ఎస్, డిసెంబర్ 22 : మండలంలోని తుమ్మల పెన్‌పహాడ్ గ్రామంలో పంటల నమోదు కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి రామారావునాయక్ శుక్రవారం పరిశీలించారు. సర్వే నంబర్ల వారీగా రైతులు యాసంగిలో సాగు చేసిన వరి, వేరుశనగ తదితర పంటల వివరాలను ఏఈఓలు పక్కాగా నమోదు చేయాలని సూచించారు. అలాగే వరి పంటను ఏ పద్ధతిలో (నాటు, వెదజల్లే పద్ధతి, డ్రమ్ సీడర్, మిషన్‌తో నాటు వేయడం) సాగు చేస్తున్నారో కూడా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఓ దివ్య, ఏఈఓ బాలాజీ, రైతులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **THORRUR Branch**. I issue the following notice to general public. My client intends to grant loan to **RUPANI ANJAIAH, S/O. MUTHAIAH** Resident of H.No. 2-64, Ganuga Banda, Village and Mandal of Thungathurthi Suryapet Dist. by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 05 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

జిల్లా రిజిస్ట్రారు నల్లగొండ, సబ్ రిజిస్ట్రారు సూర్యాపేట వారి జ్యూరిస్‌డిక్షన్‌లోను, జిల్లా పరిషత్ నల్లగొండ, మండల పరిషత్ తుంగతుర్తి, గ్రామ పంచాయితి బోర్డు గానుగుబండ, రెవిన్యూ గ్రామం గానుగుబండ శివారునందు గల సర్వే నెం. 201/ఆ/1 లో విస్తీర్ణము: 374.00 చ.గ.లు సరియగు 312.71 చ.మీ.లు గల ఖాళీ స్థలము లో యుండి ఇంటీరియర్ రెసిడెన్షియల్ ఏరియాలో ఈ దిగువ హద్దులు కలిగి యున్నది. హద్దులు: ఉత్తరం: 13 అడుగుల రోడ్డు, దక్షిణం: బోల్లోజు వెంకటాచారి గారి భూమి, తూర్పు: రూపాని వెంకన్న గారి స్థలము, పడమర: బోల్లోజు వెంకటాచారి గారి భూమి.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

మెళకువలతో కూడిన విద్యాబోధన చేయాలి

● ఇన్‌చార్జి డీఈఓ ప్రశాంత్‌రెడ్డి

మోత్కూరు, డిసెంబర్ 22 : విద్యార్థులకు మెళకువలతో కూడిన విద్యా బోధన చేయాలని జిల్లా ఇన్‌చార్జి విద్యాధికారి ఎన్.ప్రశాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని ఎమ్మార్సీ, ప్రాథమిక పాఠశాల, భవిత కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. తరగతి గదిలో విద్యార్థులను ప్రశ్నలడిగి వారి పరిజ్ఞానాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజనం వివరాలను హెచ్ఎం రవీందర్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణాదేవి, లలిత, జ్యోతి లక్ష్మి, ఎమ్మార్సీ సిబ్బంది ఉమారాణి, కో ఆర్డినేటర్ మోహనాచారి, ఎల్‌డీఏఐఈఆర్‌పీలు షాజహాన్, షబానా పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
800 Sq.Yds (120x60 feet) East facing 30 feet Road, prime location, Near Nalgonda public school, సూర్యనగర్ కాలనీ, నల్లగొండ నందు కలదు. సంప్ర॥6303025110, 9888808442.
NLG-310842

FLAT FOR SALE
★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024, 9640400073.
NT-314374

కావలెను
ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రముఖ ప్లేవర్ చాక్లెట్ కంపెనీలో పనిచేయుటకు కోదాడ, హుజూర్‌నగర్, తుంగతుర్తి, దేవరకొండ, భువనగిరి, ఆలేరు, మిర్యాలగూడ, సూర్యాపేట, నాగార్జునసాగర్, నకిరేకల్, నల్లగొండ నియోజకవర్గంలో సేల్స్ బాయ్స్ కావలెను. నెలకు జీతం 30000/- సంప్ర॥ సెల్:9848812681.
NLG-

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST extra
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ దర్గపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | మిర్యాలగూడ : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కొండమల్లేపల్లి : 9182777630 | చౌటుప్పల్ : 9182777638

రామానుజన్ ఆశయ సాధనకు కృషి చేయాలి

● జిల్లావ్యాప్తంగా ఘనంగా రామానుజన్ జయంతి

మేళ్లచెర్వు ఐడీఎల్ స్కూల్‌లో గణిత ఉపాధ్యాయులకు సన్మానం

మేళ్లచెర్వు / కోదాడ టౌన్ : డిసెంబర్ 22 : గణిత మేధావి శ్రీనివాసరామానుజన్ జయంతిని మండలవ్యాప్తంగా పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గణితానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. గణిత ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించి బహుమతులు అందించారు. స్థానిక ఐడీఎల్ స్కూల్ విద్యార్థులు గణిత సూత్రాలు ప్రదర్శించడంతో పాటు, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రాజ్యలక్ష్మీ రమణకుమార్, హెచ్ఎం వెంకటేశ్వర్లు, శ్రీజ, నర్మద, ఊర్మిళ, అనూష పాల్గొన్నారు.

కోదాడ టౌన్ : గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిన్న వయస్సులోనే గొప్ప సిద్ధాంతాలు కనుగొని భారతదేశ ఖ్యాతిని దేశ విదేశాల్లో నిలిపిన గొప్ప మహనీయుడని ఎస్ఆర్ఎం విద్యాసంస్థల చైర్మన్ కేశినేని శ్రీదేవి అన్నారు. రామానుజన్ జయంతి సందర్భంగా పాఠశాలలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నేరేడుచర్ల : గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని నేరేడుచర్ల జడ్పీ హెచ్ఎస్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెచ్ఎం బట్టు మధు మాట్లాడుతూ గణిత వేధావి శ్రీనివాస రామానుజన్ స్ఫూర్తితో విద్యార్థులు గణితంలో రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసచరన, చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు రామానుజన్ జన్మించిన 1729 ఆకారంలో కూర్చొని నివాళులర్పించారు.

తిరుమలగిరి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం డి.శ్రీనివాస్ గణిత పితామహుడు రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

నడిగూడెం / చిలుకూరు : నడిగూడెం మండలంలోని స్థానిక గురుకుల పాఠశాలలో రామానుజన్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ ధనవిజయలక్ష్మీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిలుకూరు మండలంలోని రామాపురం జడ్పీహెచ్ఎస్‌లో రామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతగిరి మండలంలోని త్రిపురవరం జడ్పీహెచ్ఎస్‌లో రామానుజన్ జయంతిని నిర్వహించారు.

వినియోగదారుల సమస్యలు పరిష్కరించాలి

● విద్యుత్ ఎస్ఈ పాల్‌రాజ్

సూర్యాపేట రూరల్, డిసెంబర్ 22 : విద్యుత్ వినియోగదారుల సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని విద్యుత్ శాఖ ఎస్ఈ సీహెచ్ పాల్‌రాజ్ అన్నారు. శుక్రవారం విద్యుత్ శాఖ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులు రోజూ సబ్ డివిజన్లలో పర్యవేక్షించాలని, విరిగిన స్తంభాల స్థానంలో కొత్త వాటిని వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. వంగిన స్తంభాల లూజ్ లైన్లు సరిచేయాలన్నారు. పరిష్కరించిన విద్యుత్ సమస్యలను మళ్లీ ప్రజావాణిలో తెలియజేయాలని పేర్కొన్నారు. ఏడీఈ శ్రీనివాస్‌రావు, ఏఈ అనిల్, సాంబశివరావు పాల్గొన్నారు.

గరిడేపల్లి, డిసెంబర్ 22 : విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు హుజూర్‌నగర్ విద్యుత్ డివిజనల్ అధికారి వెంకటకృష్ణయ్య తెలిపారు. మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రైతులు, విద్యుత్ వినియోగదారులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను గ్రీవెన్స్ డే కార్యక్రమంతో అధికారుల దృష్టికి తేవాలన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరిస్తామన్నారు.

నేరేడుచర్ల, డిసెంబర్ 22 : విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డేతో సమస్యలు పరిష్కరించుకోవచ్చునని హుజూర్‌నగర్ డీఈ వెంకటకృష్ణయ్య అన్నారు. నేరేడుచర్ల విద్యుత్ శాఖ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన గ్రీవెన్స్ డేలో వినియోగదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులు గ్రీవెన్స్ డేని ఉపయోగించుకుని విద్యుత్ సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. గ్రీవెన్స్ డేలో 23 ఫిర్యాదులు రాగా వాటిలో అధిక బిల్లులు తగ్గించాలని ఎక్కువ సంఖ్యలో ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. విద్యుత్ స్తంభాలు మార్చాలని పలువురు వినియోగదారులు దరఖాస్తు చేసుకున్నారు. కార్యక్రమంలో నేరేడుచర్ల విద్యుత్ శాఖ ఏఈ పందిరి శ్రీనివాస్, సబ్ ఇంజనీర్ గురవయ్య, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో సెమీ క్రిస్మస్

సెమీ క్రిస్మస్ వేడుకలో కేక్ కట్ చేస్తున్న అదనపు కలెక్టర్ ప్రియాంక

సూర్యాపేట, డిసెంబర్ 22 : జీవితంలో ఏ సందర్భంలోనైనా విశ్వాసంతో ముందుకు వెళితే వారి వెంట దేవుడు అండగా ఉంటాడని అదనపు కలెక్టర్ ప్రియాంక అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో టీఎన్‌జీఓ సూర్యాపేట శాఖ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కేక్ కట్ చేసి ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఎన్‌జీఓల జిల్లా అధ్యక్షుడు జానిమియా, దున్నశామ్, అనంతరావు, దయానందరాణి పాల్గొన్నారు.

కోదాడ రూరల్ : పట్టణంలోని ఎస్‌వీ ఉన్నత పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దైవ ప్రసంగీకులు యేసయ్య ప్రత్యేక పార్థనలు చేశారు. కార్యక్రమంలో ఎస్‌వీ విద్యాసంస్థల చైర్మన్ ముత్తినేని సైదేశ్వర్‌రావు, ప్రిన్సిపాల్ వల్లీ పద్మ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మునగాల, డిసెంబర్ 22 : మండలంలోని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి స్థానిక సబ్‌స్టేషన్‌లో శనివారం నిర్వహించనున్న గ్రీవెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఏఈ వికాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటి మీటర్ల నందు ప్రసారానికి సంబంధించిన సమస్యలు ఏమైనా ఉన్నా దరఖాస్తు చేస్తుకోవచ్చని తెలిపారు. వ్యవసాయ పరంగా సమస్యలు ఉన్నా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు.

బీఆర్ఎస్ నాయకుడికి మాజీ ఎమ్మెల్యే కిశోర్ పరామర్శ

నాగారం, డిసెంబర్ 22 : మండలంలోని ఫణిగిరి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ఎర్ర యాదగిరి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలిసిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ యాదగిరిని పరామర్శించారు. ఆరోగ్య వివరాలు అడిగి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, మండల యూత్ అధ్యక్షుడు ఈదుల కిరణ్‌కుమార్, వర్ధమానుకోట ఎంపీటీసీ-2 వడ్డే పరశురాములు, మహేందర్ ఉన్నారు.

యాదగిరిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

మాదక ద్రవ్యాల రవాణాపై పటిష్ట నిఘా

● డీఎస్పీ నాగభూషణం

ఆత్మకూర్.ఎస్, డిసెంబర్ 22 : మాదక ద్రవ్యాల రవాణాపై పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం తెలిపారు. ఆత్మకూర్.ఎస్ పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నాటుసారా, మాదక ద్రవ్యాల వినియోగం, విక్రయాల నిర్మూలనకు పోలీస్ శాఖ గట్టి చర్యలు తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ వెంకట్‌రెడ్డి, ఏఎస్ఐ దస్తగిరి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మద్దిరాల పోలీస్ స్టేషన్ తనిఖీ

మద్దిరాల : మద్దిరాల పోలీస్ స్టేషన్‌ను డీఎస్పీ నాగభూషణం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించి క్రైమ్‌రేట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీఐ, ఎస్ఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

బొడ్రాయిబజార్, డిసెంబర్ 22 : విపక్ష ఎంపీలను పార్లమెంట్ నుంచి అప్రజాస్వామికంగా సస్పెండ్ చేసి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నియంతృత్వ చర్యలకు పాల్పడిందని వామపక్ష, కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. కేంద్రం నిర్ణయాన్ని నిరసిస్తూ ఇండియా కూటమి ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద నిరసన వ్యక్తం చేసి కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి మాట్లాడారు. అలాగే ఇటీవల పార్లమెంట్‌లో చోటుచేసుకున్న స్మోక్ బాంబ్ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర్‌రావు, సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్‌కుమార్, సీపీఐఎంఎల్ ప్రజాపంథా నాయకులు పేర్ల నాగయ్య, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు గట్ల రమాశంకర్, దళిత మహాసభల రాష్ట్ర నాయకుడు నారబోయిన వెంకట్‌యాదవ్ పాల్గొన్నారు.

మోత్కూరు : కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో విపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ కేంద్ర కమిటీ పిలుపు మేరకు సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, నాయకులు ప్రభాకర్, అంజయ్య, చంద్రయ్య, నర్సింహ, గంగయ్య, లక్ష్మి, యాదిరెడ్డి పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

మునగాల, డిసెంబర్ 22 : వైద్య సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని డీఎంహెచ్ఓ కోటాచలం సూచించారు. మండలంలోని రేపాల పీహెచ్‌సీని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపీ, రిజిస్టర్లు పరిశీలించారు. ఆస్పత్రిలోని ల్యాబ్‌ను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ వీరయ్య, డాక్టర్ వైష్ణవి, పీహెచ్ఎన్ శారద, సూపర్‌వైజర్ శ్రీనివాస్, సునీత పాల్గొన్నారు.

హరితహారానికి మొక్కలను సిద్ధం చేయాలి

● ఎంపీడీఓ ఇందిర

నూతనకల్, డిసెంబర్ 22 : హరితహారంలో నాటేందుకు నర్సరీల్లో మొక్కలను సిద్ధం చేయాలని ఎంపీడీఓ ఇందిర సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నర్సరీల్లో మొక్కల పెంపకం వేగవంతం చేయాలన్నారు. సమావేశంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామాల వన నర్సరీల నిర్వహణ సభ్యులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

కోరం లేక పెన్‌పహాడ్ సర్వ సభ్య సమావేశం వాయిదా

పెన్‌పహాడ్, డిసెంబర్ 22 : మండల సర్వసభ్య సమావేశం కోరం లేక శుక్రవారం వాయిదా పడింది. సమావేశానికి మండలంలోని 11 ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యుడు హాజరు కావాల్సి ఉండగా ఎంపీపీ నెమ్మాది భిక్షంతో పాటు కేవలం అనంతారం ఎంపీటీసీ మామిడి రేవతి, కో ఆప్షన్ సభ్యుడు రఫి మాత్రమే హాజరైనందున సమావేశం వాయిదా పడినట్లు ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. శనివారం తిరిగి సమావేశం నిర్వహిస్తున్నట్లు మండలంలోని అందరూ ఎంపీటీసీలు, సర్పంచులు, అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

పబ్లిక్ క్లబ్ కార్యవర్గంపై ఆరోపణలు తగవు

● ఏ వివరణకైనా సిద్ధం : క్లబ్ కార్యదర్శి గణేశ్

సమావేశంలో మాట్లాడుతున్న పబ్లిక్ క్లబ్ కార్యదర్శి గణేశ్

బొడ్రాయిబజార్, డిసెంబర్ 22 : కొందరు సభ్యులు రాజకీయ, వ్యక్తిగత దురుద్దేశ్యాలతో పబ్లిక్ క్లబ్ కార్యవర్గంపై ఆరోపణలు చేయడం తగదని క్లబ్ కార్యదర్శి పెద్దిరెడ్డి గణేశ్ అన్నారు. శుక్రవారం స్థానిక పబ్లిక్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాము పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి క్లబ్‌ను ప్రజల్లో ఎంతో ఉన్నతంగా నిలబెట్టినట్లు తెలిపారు. గత 20 నెలల్లో ఏ సభ్యుడు కూడా క్లబ్ అభివృద్ధి, లెక్కల గురించి తమను ఎలాంటి వివరణ అడుగకుండా ఆరోపణలు చేస్తూ నేరుగా మీడియాకు ఎక్కడం సరి కాదన్నారు. క్లబ్ నిధులు, లెక్కల విషయంలో ఎలాంటి తేడాలు లేవని, ఉంటే తాము పూర్తి బాధ్యత వహిస్తామని తెలిపారు. త్వరలో జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించి లెక్కలన్నీ చార్టెట్ అకౌంటెంట్ ద్వారా సర్టిఫై చేయించి సభ్యుల ముందు ఉంచుతామన్నారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలను నిర్వహించేందుకు తాము సహకరిస్తామని, సభ్యులు క్లబ్ ప్రతిష్ట దిగజారేలా ఆరోపణలు చేయడం, రోడ్డు కెక్కడం చేయొద్దని కోరారు. సమావేశంలో క్లబ్ ఉపాధ్యక్షుడు పెండెం చంద్రశేఖర్, సంయుక్త కార్యదర్శి దాసరి శ్రీనివాస్, బోనగిరి భాస్కర్, కార్యవర్గ సభ్యులు చిలుముల సునీల్‌రెడ్డి, చిప్పలపల్లి జయశంకర్, చెరుకు శ్రీనివాస్, మాదంశెట్టి వీరయ్య, ఎస్.కె.తాహేర్‌పాషా, గుండపనేని కిరణ్‌కుమార్, కక్కిరేణి సత్యనారాయణ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు సౌమ్య



రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన సౌమ్యను సన్మానిస్తున్న హెచ్ఎం ఎల్.శ్రీనివాస్

నేరేడుచర్ల, డిసెంబర్ 22 : మండలంలోని పెంచికల్‌దిన్న జడ్పీహెచ్ఎస్ 9వ తరగతి విద్యార్థి సిరికొండ సౌమ్య రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం ఎల్.శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ దేవరకొండలో ఈ నెల 20న నిర్వహించిన బాలికల కబడ్డీ అండర్-14 విభాగంలో సౌమ్య ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికైందని తెలిపారు. త్వరలో జనగామ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. అనంతరం రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన సౌమ్యను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం అనిల్‌కుమార్, పీఈటీ హుస్సేన్, ఉపాధ్యాయులు రాఘవరెడ్డి, వెంకటేశ్వర్లు, గోపయ్య, యాదయ్య, మాస్మిన్, జయప్రకాశ్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం

● ఎన్‌సీఎల్ పరిశ్రమ ఎండీ కలిదిండి గౌతమ్

మఠంపల్లి, డిసెంబర్ 22 : ఏడాదికి కోటి రూపాయలతో చెట్లు పెంచుతూ పరిశ్రమ పరిధిలో పర్యావరణ పరిరక్షణకు మొదటి ప్రాధాన్యం ఇస్తున్నామని నాగార్జున సిమెంట్స్ పరిశ్రమ ఎండీ కలిదండి గౌతమ్ అన్నారు. పరిశ్రమ ప్రారంభించి 40ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం నిర్వహించిన వార్షికోత్సవంలో పరిశ్రమ వ్యవస్థాపకుడు రామచందర్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మొక్కలు నాటి అన్నదానం చేశారు. కార్యక్రమంలో పరిశ్రమ ప్రెసిడెంట్ ఎస్.చక్రధర్, బోర్డు జీఎం రఘువర్మ, జీఎం సతీశ్‌కుమార్, సీనియర్ మేనేజర్ దస్తగిరిరెడ్డి, యూనియన్ నాయకులు శ్రీనివాసాచార్యులు, కేశవరాజు, చెన్నూరు విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

రైతులు మెట్ట సాగుపై దృష